క్లుప్తంగా

పేదలకు దుప్పట్లు పంపిణీ

చారకొండ: మండల కేంద్రంలో పేదలకు దుప్పట్లను సోమవారం శివకుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర మోర్చా అధికార ప్రతినిధి తిరుమల లావణ్య పంపిణీ చేశారు. నిరాశ్రయులకు ఫౌండేషన్ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు చింతపల్లి కిరణ్ గౌడ్, సురకారపు అనిల్, పబ్బు రఘు గౌడ్ తదితరులు ఉన్నారు.

పీఈటీకి బంగారు పథకం

తెలకపల్లి: మండల కేంద్రంలోని కేకే రెడ్డి ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎం శివకుమార్ బంగారు పథకం సాధించాడు. ఆదివారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలో పాల్గొన్నాడు. 5 కిలోమీటర్ల నడకలో బంగారు పతకం, హ్యామర్ త్రోలో రజత పథకం సాధించాడు. సోమవారం కేకే రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి, ప్రిన్సిపాల్ కార్తీక్‌కుమార్‌లు శివకుమార్‌ను అభినందించి సన్మానించారు. ఉపాధ్యాయులు ఎండీ పాషా, కిషోర్ మహారాజ్ ఉన్నారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

లింగాల: మండలంలోని కొత్తకుంటపల్లి, సూరాపూర్, మగ్దుంపూర్ పాఠశాలలను సోమవారం ఎంఈఓ బషీర్ అహ్మద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయ, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు వండాలని సూచించారు. ప్రతి విద్యార్థి అపార్ ఐడీని జనరేట్ చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస పూజలు

లింగాల: మండల కేంద్రంలోని రామాలయంతో పాటు ఆయా గ్రామాల ఆలయాలలో ధనుర్మాస పూజలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మహిళలు తిరుప్పావై, ప్రబంధ పారాయణంలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రామాచారి, భక్తులు పాల్గొన్నారు.

దిశా కమిటీ సభ్యులకు సన్మానం

వెల్దండ: మండల కేంద్రంలో జిల్లా డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా(దిశా) ఎన్నికైన వెల్దండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్‌ను సోమవారం ఆ పార్టీ నాయకులు సన్మానించారు. సింగిల్‌విండో డైరెక్టర్ నరేష్, కాంగ్రెస్ నాయకులు నారాయణ, కృపానందం, గోపాల్‌నాయక్, రామస్వామి తదితరులు ఉన్నారు.

త్రైత సిద్ధాంతం భగవద్గీతపై ప్రచారం

తెలకపల్లి: మండలంలోని అనంతసాగర్‌లో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలపై ప్రచారం నిర్వహించారు. ప్రబోధానంద సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక అచ్చంపేట నాగర్‌కర్నూల్ కమిటీ సభ్యులు సంక్రాంతి పండుగల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో మనోహర్, సాయి, శేఖర్, శ్రేష్ఠి, నరసింహ, భాస్కర్, చరణ్, రమాదేవి, పార్వతమ్మ, సుష్మలు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల

నాగర్‌కర్నూల్ రూరల్: ఈనెల 11న హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు కోసం నిర్వహించనున్న సంఘీభావ సభను విజయవంతం చేయాలని ఎంఈఎఫ్ నాయకులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఎస్సీలో ఉన్న 59 కులాలకు సమన్యాయం చేయాలని కోరారు. దేవరపాక ప్రభాకర్, కేశంపేట లక్ష్మయ్య, నారాయణ, కురుమూర్తి, వెంకటయ్య పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారానే తీసుకోవాలి

నాగర్‌కర్నూల్ రూరల్: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారానే కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కందికొండ గీత, దేశ్య నాయక్, ఆంజనేయులు, నరసింహ, అశోక్, శ్రీనివాస్, దశరథం పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

తాడూరు: ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకుని ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మేడిపూర్ ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం త్యాగరాజ్‌గౌడ్ అన్నారు. సోమవారం పాఠశాల విద్యార్థిని రూప జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షలో రెండో స్థానంలో నిలిచింది. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు. ఈ నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పరీక్షలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

అభివృద్ధిలో భాగస్వామ్యంకండి


కొల్లాపూర్‌లో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, పక్కన కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్

కొల్లాపూర్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల పురోభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని, విద్య అనేది కేవలం ఉద్యోగం కోసమే కాకుండా విజ్ఞానంతోపాటు వివేకాన్ని అందించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం మండలంలోని సింగోటంలో రూ.40 లక్షలతో ప్రత్యేక అభివృద్ధి నిధులతో ఆధునీకరించిన ఉన్నత, ప్రాథమిక పాఠశాలల భవనాలను ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన 'చర్చిద్దాం- విద్యార్థుల భవిష్యత్ కోసం' అనే కార్యక్రమంలో మంత్రి ముఖాముఖి నిర్వహించారు. పిల్లలకు కుటుంబమే మొదటి బడి, తల్లిదండ్రులే తొలి గురువులు అని, వారి పాత్రే పిల్లల అభ్యాసానికి కీలకమన్నారు. కొద్దిసేపు విద్యార్థులతో మంత్రి ముచ్చటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందిస్తామన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో రూ.10 కోట్ల ప్రత్యేక నిధుల్లో రూ.8 కోట్లు విద్యాభివృద్ధికే కేటాయించినట్లు వివరించారు. సింగోటంలో ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సీఎస్ఆర్ నిధుల నుంచి మంత్రి రూ.కోటి మంజూరు చేసేందుకు సానుకూలంగా స్పందించారు.

– కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ సింగోటం ఉన్నత పాఠశాలను గతంలో సందర్శించినప్పుడు అనేక సమస్యలు కనిపించాయని, ప్రస్తుతం మంత్రి సహకారంతో పాఠశాల గదుల నిర్మాణంతోపాటు, ప్రాంగణం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రస్తుతం పాఠశాలలో 13 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారన్నారు. డీఈఓ రమేష్‌కుమార్, పీఆర్‌ఈఈ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

పెద్దకొత్తపల్లి: పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి జూపల్లి కష్ణారావు అన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో 105 మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఆర్డీఓ బన్సీలాల్, తహసీల్దార్ జేకే మోహన్, మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్, దండు నరసింహ, రవికుమార్, వెంకటేశ్వరావు, లక్ష్మణరావు, మైసమ్మ చైర్మన్ శ్రీనివాసులు, చంద్రయ్య, ఎల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

కొల్లాపూర్: ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా అధికారులకు సూచించారు. కొల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. మండలంలోని సింగోటంలో సోమవారం పీఆర్టీయూ సంఘం డైరీ, క్యాలెండర్లను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్, సీఐ మహేష్, ఎస్‌ఐలు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

కందనూలు: జర్నలిస్టుల సంక్షేమానికి కృషి ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డిలను జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు పలుస విజయకుమార్‌గౌడ్, గుంటి సాయిలు సాగర్, హౌజింగ్ రిప్రజెంటివ్ దినకర్‌రావు, గోరెటి శ్రీరాములు, కందికొండ మోహన్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

క్యాలెండర్ ఆవిష్కరణ

– నాగర్‌కర్నూల్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాగర్‌కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ఆవిష్కరించారు. తపస్ జిల్లా అధ్యక్షుడు దెంది రాజారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మనుమోని శేఖర్, జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


పాఠశాలకు బెంచీల వితరణ

కోడేరు: మండలంలోని నర్సాయిపల్లిలో జిల్లా ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం 25 బెంచీలను గ్రామానికి చెందిన రోసిరెడ్డి వితరణ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ జమ్ముల బుచ్చారెడ్డి, కొండల్‌రావు, మాజీ సర్పంచ్ అన్వర్‌పాషా, ఆంజనేయులు, అర్జున్‌గౌడ్, రాజేంద్రగౌడ్ పాల్గొన్నారు.

డివిజన్ కమిటీ ఎన్నిక

కొల్లాపూర్ రూరల్: పట్టణంలోని స్టేడియం గ్రౌండ్‌లో మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవరపాగ ప్రభాకర్ ఆధ్వర్యంలో మాదిగ ఉద్యోగుల డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా కారంగి నరసింహ్మ, ప్రధాన కార్యదర్శిగా వీరపాగు చంద్రశేఖర్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా పసుపుల బాలకృష్ణ, ఉపాధ్యక్షుడిగా ఎల్లపోగు స్వామి, వీరపోగ లావణ్య, కోశాధికారిగా ఈశ్వరన్న, సహాయ కార్యదర్శులుగా రాములు, ఎల్లయ్య, ఎల్లపోగు స్వామి, సురేష్, ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



పెద్దకొత్తపల్లి: మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన కేశవులు భార్య శివలీల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చిత్రనాథ్ సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు.

వెల్దండ: మండలంలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన గోరేటి భరత్(26), అదే విధంగా గ్రామానికి చెందిన తోటి రామస్వామి మృతి చెందారు. బాధిత కుటుంబసభ్యులకు రూ.5వేల చొప్పున సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్ ఆర్థికసాయం చేశారు.

ప్రేమ్‌నాయక్‌కు సన్మానం

కల్వకుర్తి రూరల్: సచివాలయ ఉద్యోగ సంఘ ఎన్నికల్లో కల్వకుర్తి ప్రాంతానికి చెందిన ప్రేమ్‌కుమార్ నాయక్ రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. సోమవారం సచివాలయంలో ఆయన చాంబర్‌లో కల్వకుర్తి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్, బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్ల రవిగౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మీ నర్సింహాలు శాలువాతో సన్మానించారు.

అపార్ నంబర్స్‌పై అవగాహన



తాడూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అపార్ నంబర్లపై సోమవారం మండలంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సదస్సులో ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గణంకాల అధికారి మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ అపార్‌తో భవిష్యత్తులో విద్యార్థులు అనేక ఉపయోగాలు ఉంటాయన్నారు. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అపార్ నంబర్‌ను ఎలా జనరేట్ చేయాలో వివరించారు. ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, స్ట్రాంగ్ టీచర్ శ్రీనివాసాచారి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల ధర్నా



నాగర్‌కర్నూల్ రూరల్: సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పౌర సరఫరా సంస్థల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. యూనియన్ రాష్ట్ర నాయకులు పర్వతాలు, మధు, శ్రీశైలం, శంకరయ్య, చంద్రయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

కోడేరు: మండలంలోని రాజాపూర్ గ్రామానికి చెందిన కుర్మయ్యకు రూ.22500లు, రాముడుకు రూ.37500లు సీఎంఆర్ఎఫ్ నుంచి నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు సోమవారం లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృష్ణ చెక్కులను అందజేశారు. చెక్కులు మంజూరుకు కృషి చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థి దశలోనే సాంకేతిక విజ్ఞానం అందించాలి

వెల్దండ: విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించడానికి అవగాహన కల్పిస్తున్నట్లు ఎడోడ్ వాజాస్ డైరెక్టర్ మధులాష్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఆదర్శ మోడల్ స్కూల్‌లో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అబ్దుల్ కలామ్ స్ఫూర్తియాత్రను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, త్రిడిప్రింటింగ్స్, సౌర మండల దృశ్యాలను, స్టార్టిక్ తదితర వాటిని ప్రయోగాత్మకంగా వివరించారు. రోబో చేసే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది మధు, శ్రీజాసోగల, అర్చన నాగపూరి, అజ్యారెడ్డి, దిలీప్‌రెడ్డి, రోహిత్‌మూషామ్, సాయి సుబ్రమన్యం, రోహిత్, ప్రిన్సిపాల్ శ్రీధర్, చిత్తరంజన్‌దాస్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.


అవగాహన కల్పిస్తున్న సంస్థ సిబ్బంది

బీటీరోడ్డు నిర్మించాలని వినతి



వెల్దండ: మండలంలోని రాచూర్ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ శ్రీను, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డిలకు వేర్వేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం ఉపాధ్యక్షుడు బెక్కరి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్లుగా బీటీరోడ్డు నిర్మిస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇస్తున్నారే తప్పా అమలు కావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీటీరోడ్డు మంజూరు చేసినా ఇప్పటికి పనులు ప్రారంభకాలేదన్నారు. తాత్కాలికంగా మట్టిరోడ్డు వేస్తామనడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు శివశంకర్, ప్రేమ్‌కుమార్, సుభాష్‌గౌడు, గణేష్ తదితరులు ఉన్నారు.

'ధరణి' భూముల సమస్యలు పరిష్కరించాలి

తాడూరు: మండలంలోని ఆయా గ్రామాల్లో పేరుకుపోయిన ధరణి ఆన్‌లైన్‌లో పెండింగ్ భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు కోట్ల బాలు ఆధ్వర్యంలో తహసీల్దార్ కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌ఓఆర్ రికార్డ్ ఆధారంగా ఉన్న భుములు భూసర్వేల్లో ధరణి ఆన్‌లైన్‌లో ఉన్నటువంటి భూములను తప్పుడు పట్టాగా ఎక్కించుకుని ఒరిజినల్ పట్టాదారు పేరు లేకుండా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు బాల్‌రాజు, మల్లేష్, నాగయ్య, పరశురాములు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

పెద్దకొత్తపల్లి: కుటుంబ సమగ్ర సర్వేకు ప్రజలు సిబ్బందికి సహరించాలని ఎంపీడీఓ నాగేందర్, సూపరింటెండెంట్ చంద్రశేఖరెడ్డి అన్నారు. సోమవారం ఇంటింటి సర్వేను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి సర్వే పూర్తైన తర్వాత స్టిక్కర్లు వేయాలన్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, శివయ్య పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

అచ్చంపేట రూరల్: చత్తీస్‌ఘడ్‌లో జర్నలిస్టును హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ణయ్య సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. యూట్యూబ్ రిపోర్టర్ ముఖేష్‌చంద్రకర్‌ను అక్కడి కాంట్రాక్టర్లు హత్య చేయడం బాధకరమని పేర్కొన్నారు. జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని, ఆర్థికసాయం అందించాలని కోరారు.

వివాహిత అదృశ్యం: కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం: వివాహిత అదృశ్యమైన ఘటనలో కేసు నమోదైనట్లు ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన రేష్మ ఈనెల 1న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆమె ఆచూకి లభ్యం కాలేదు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

దైవచింతనతో ప్రశాంతత


మన్ననూర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

మన్ననూర్: దైవచింతనతో ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట–మన్ననూర్ ప్రధాన రహదారిలో ఉన్న లింగమయ్య స్వామి ఆలయంలో ఆయన శివలింగానికి అభిషేకం చేశారు. అయ్యప్ప మాలధారులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయంలో భక్తులకు మౌలికవసతులు కల్పిస్తానన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. సంబు వెంకటరమణ, సత్యనారాయణ, హన్మంత్‌రెడ్డి, రహీం, శ్రీనివాసులు, రవి, సంతోష్, మల్లికార్జున్, శివాజీ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

అమ్రాబాద్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సోమవారం ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అమ్రాబాద్, పదర మండలాల్లో మొత్తం ఐదు 33/11 కేవీ సబ్‌స్టేషన్లు ఉన్నాయని వాటిని 220/33 కేవీ విద్యుత్ అందించేందుకు డబుల్ లైన్ వేయడం జరుగుతుందని తెలిపారు. రూ.5 కోట్లతో ఇంటర్నల్ రోడ్ల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. రూ.707 కోట్లతో ప్రభుత్వం మన్ననూర్‌నుంచి శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరినారాయణగౌడ్, అచ్చంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటయ్య, మల్లికార్జున్, తిరుతపతయ్య, ఖైరత్ తదితరులు ఉన్నారు.

పశుసంపదను కాపాడుకుందాం



వెల్దండ: పశుసంపదన కాపాడుకుందామని పశువైద్య జిల్లా అధికారి జీవీ రమేష్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పెద్దాపూర్‌లో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఎలాంటి వ్యాధులు సోకిన పశువైద్య అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. పాడి ఆవులపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతరం వైద్య సిబ్బంది పశువులకు, గొర్రెలకు, మేకలకు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేశారు. ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్యాంసుందర్, విజయడెయిరీ అధ్యక్షుడు కూన దశరథం, రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ చక్రవర్తిగౌడు, వెంకట్‌రెడ్డి, సిబ్బంది నరేష్‌రెడ్డి, ఫణీందర్‌రెడ్డి, లక్ష్మయ్య, గోపాలమిత్రలు బాలు, మొగులయ్య, సాయిబాబా, విజయేందర్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

సీఈకి ఇంజినీర్ల వినతి



దోమలపెంట: శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ విద్యుత్ కేంద్రంలో పదేళ్లగా పనిచేస్తున్న ఇంజినీర్లు తమను బదిలీ చేయాలని కోరుతూ సోమవారం సీఈ రామసుబ్బారెడ్డికి వినతి పత్రం అందజేశారు. నూతనంగా నియామకం అయిన ఏఈలలో 23 మందిని భూగర్భ కేంద్రంలో పని చేసేందుకు జెన్‌కో యాజమాన్యం ఉత్తర్వులు అందజేసిందన్నారు. వారందరు మంగళవారం ఉద్యోగంలో చేరనుండటంతో సీనియర్ ఇంజినీర్ల బదిలీ విషయం వెంటనే చేపట్టాలని కోరారు. ఇంజినీర్లు మదన్‌మోహన్‌రెడ్డి, చరణ్, అభిలాష్, మృత్యుంజయకుమార్, నరేంద్రకుమార్, హరీష్, నరేష్ తదితరులు ఉన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా సత్యం

కందనూలు: పట్టణంలోని జిల్లా సహకార ప్రాథమిక సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన జిల్లా రంగస్థల కళాకారుల కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సదానందం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడిగా ఆర్. సత్యం, కార్యదర్శిగా వీరభద్రం, కోశాధికారిగా రఘునందన్‌లు ఎన్నికయ్యారు. పెబ్బేటి నిరంజన్, కళాకారులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో సోమవారం పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఎంఈఓ చంద్రశేఖర్, జీహెచ్‌ఎం సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. నూతనంగా నియామకం అయిన ఉపాధ్యాయులను సన్మానించారు. నాయకులు బిచ్యానాయక్, మల్లికార్జున్, శ్యాంసుందర్‌గౌడ్, అజ్మతుల్లా, అశోక్‌రెడ్డి, నరసింహ్మారెడ్డి, అమీర్‌పాషా, రామచంద్రారెడ్డి, రాములు, శ్రీనివాసులు, శ్రీధర్, బాలకృష్ణ, శ్యామలగౌరీ, రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతుభరోసాపై మాటమార్చడం సిగ్గుచేటు

బల్మూర్: రైతుభరోసాపై ప్రభుత్వం మాటమార్చడం సిగ్గుచేటని సీపీఎం మండల కార్యదర్శి శంకర్ అన్నారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మండలం కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నాయకుల నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చి హామీ మేరకు ఎకరాకు రూ.15వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం హామీని విస్మరించి ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు లాల్‌అహ్మద్, బాబర్, ఆంజనేయులు, కృష్ణయ్య, షరీఫ్, కృష్ణ, ఆసిఫ్, పర్వతాలు, మల్లేష్ తదతరులు పాల్గొన్నారు.

పక్కాగా ప్రతి ఇంటి ఆరోగ్య సమాచారం

బిజినేపల్లి: గ్రామాల, గిరిజన తండా నివాస వాసుల పూర్తి ఆరోగ్య సమాచారం పక్కగా ఉండాలని లట్టుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి నారాయణ స్వామి అన్నారు. సోమవారం లట్టుపల్లి పీహెచ్‌సీలో ఆశాలకు సమాచార రిజిస్టర్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందజేసిన గ్రామ ఆరోగ్య రిజిస్టర్లలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల పూర్తిగా సాధారణ వివరాలతో పాటు ఆరోగ్య సమాచారం తీసుకోవాలని కోరారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పూర్తి వివరాలతో పాటు వైద్య పరీక్షల గురించి నమోదు చేయాలన్నారు. వైద్యాధికారి ప్రసన్న, మేఘనారెడ్డి, సిబ్బంది బాలమణి, శశికళ, టి.యాదగిరి, బొజ్జమ్మ, హెలెన్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులకు రిమాండ్

లింగాల: మండల కేంద్రంలో ఈ నెల 4వ తేదీన దొంగతనానికి పాల్పడిన లింగాలకు చెందిన బల్లారి అజయ్, నల్లగొండ తరుణ్‌కుమార్‌లను సోమ వారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ నాగరాజు తెలిపారు. అచ్చంపేట కోర్టులో హాజరు పర్చగా మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించినట్లు మహబూబ్‌నగర్ జైలుకు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కేసు నమోదు

ఉప్పునుంతల: మండలంలోని గుట్టమీది తండా స్టేజీ సమీపంలో సోమవారం తండాకు చెందిన జరుపుల లక్ష్మణ్ మోటర్‌సైకిల్‌పై సారాను తరలిస్తూ పట్టుబడినట్లు ఏఎస్‌ఐ బ్రహ్మయ్య తెలిపారు. మోటర్‌సైకిల్‌తోపాటు 14 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

న్యాయం చేయాలని ధర్నా

నాగర్‌కర్నూల్ క్రైం: మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని బాధిత కుటుంబసభ్యులు జిల్లా కేంద్రంలో సోమవారం ధర్నా నిర్వహించారు. బల్మూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శీలం వెంకటయ్య(48) తెలకపల్లి మండల కేంద్రంలోని లింగాల రోడ్డులో వైకుంఠ రథం ఢీకొనడంతో ఆదివారం మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని జనరల్ ఆస్పత్రి ఎదుట బాధిత కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న సీఐ కనకయ్య గౌడ్ సంఘటన స్థలానికి చేరకుని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కల్వకుర్తి: మండలంలోని జూపల్లిలో రోడ్డు ప్రమాదంలో ఆదివారం రాత్రి చనిపోయిన మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో మృతులు రాంకోటి, గణేష్‌ల కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటామని భరోసానిచ్చారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కేవీఎన్ రెడ్డి, పీసీబీ మెంబర్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, విజయ్‌కుమార్ రెడ్డిలు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో


వెల్దండలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ: రైతుభరోసా ద్వారా ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించడంతో సోమవారం వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, నిరంజన్, యాదగిరి, నర్సింహ, అశోక్, ప్రసాద్, ప్రభాకర్, లాలయ్య, చెన్నయ్య, శ్రీను, రవికుమార్, సైదులు, అంజయ్య ఉన్నారు.

పెంట్లవెల్లి: రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సాయం ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి. మాజీ సర్పంచ్ రాజేష్, సురేందర్ గౌడ్, విజయ రామారావు, గోపి ఎస్కే ఖాజా, నరసింహ పాల్గొన్నారు.